
ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ పాలకవర్గం


శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు


ఎమ్మెల్యేకు మల్కాపూర్ నాయకుల శుభాకాంక్షలు

# చింతా ప్రభాకర్‌కు శుభాకాంక్షల వెల్లువ

- **పూలగుచ్ఛాలు, శాలువాలతో సన్మానం**

సంగారెడ్డి, డిసెంబరు5ః సంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన చింతా ప్రభాకర్‌కు సంగారెడ్డి పట్టణం, మండలం, కొండాపూర్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు, చైర్మన్ ప్రభుగౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. పట్టణానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు హరికిషన్ చింతా ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కొండాపూర్ మండలం మల్కాపూర్‌కు చెందిన పీఏసీఎస్ చైర్మన్ ఆకుల పవన్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నాయకులు, మల్లేపల్లి నాయకులు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాకం విఠల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కంది మండలం చిద్రుప్ప మాజీ సర్పంచ్ తాళ్ల నర్సింహాగౌడ్ సమక్షంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపినవారిలో కాసాల బుచ్చిరెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, రాందాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పరశురామ్ నాయక్, విజయలక్ష్మి, పీఏసీఎస్ డైరెక్టర్ వీరేశం, నాయకులు ఎర్రోళ్ల చిన్నా, మాజీద్, కుమార్, ఆకుల శంకర్, శంషోద్దీన్, వీరేశం, భాస్కర్, మాజీ సర్పంచ్ మానయ్య, పండల పాండురంగం, రామకృష్ణారెడ్డి, సామెల్, సతీశ్, నరేందర్, శ్యాంరావ్, సత్యానందం, నాగయ్య, రఘునాథ్‌రెడ్డి పలు గ్రామాల నాయకులు ఉన్నారు.


ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చిద్రుప్ప మాజీ సర్పంచ్, గ్రామస్తులు

## టీఎస్‌హెచ్‌డీసీసీ పదవికి 'చింతా' రాజీనామా

సంగారెడ్డి, డిసెంబరు 5 ః బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియామకమైన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రాజీనామా చేశారు. మంగళవారం తన రాజీనామాను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంత కుమారికి పంపారు. గత సంవత్సరం సెప్టెంబరు 28న టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. 14నెలల 7రోజుల పాటు పదవిలో కొనసాగారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నిక ల్లో సంగారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.అయితే, రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో తన చైర్మన్ పదవికి రాజీనామా చేసినట్టు ప్రధాన కార్యదర్శికి పంపిన లేఖలో పేర్కొన్నారు.

## ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 5 : ఉమ్మడి మెదక్ జిల్లాలో ఓపెన్ స్కూల్ విధానంలో గత అక్టోబర్‌లో నిర్వహించిన సప్లిమెంటరీ ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 378 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాగా, 217 మంది ఉత్తీర్ణులయ్యారు. 57.41 ఉత్తీర్ణత శాతం నమోదైంది. మెదక్ జిల్లాలో 97 మంది హాజరవగా, 35 మంది పాసయ్యారు. 36.08 ఉత్తీర్ణత శాతం నమోదైంది. సిద్దిపేట జిల్లాలో 197 మందికి కేవలం 15 మంది అభ్యర్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. 7.61 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్మీడియట్ రిజల్ట్‌కు సంబంధించి సంగారెడ్డి జిల్లాలో 646 మంది పరీక్షలకు హాజరు కాగా, 403 మందితో 62.38 ఉత్తీర్ణత శాతం నమోదైంది. మెదక్ జిల్లాలో 297 మందికి 186 మంది పాసవగా, 62.63 ఉత్తీర్ణత శాతం నమోదైంది. సిద్దిపేట జిల్లాలో 337 మందికి 131 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. 38.87 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఫలితాలను www.telanganaopenschool.org వెబ్‌సైట్‌లో పొందవచ్చని డీఈవో వెంకటేశ్వర్లు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలి

- **జడ్పీటీసీల ఫోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్‌పాటిల్**

రాయికోడ్, డిసెంబర్ 5: ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించాలని జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోఎంపీపీ మమతా అశోక్‌కుమార్ అధ్యక్షతన ఎంపీపీ సర్వసభ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు పారదర్శకంగా ఉంటూ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలన్నారు. ఇటీవల మరణించిన మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి మృతికి సంతాపం తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో వెంకటేశం, ఉప తహసీల్దార్ విజయకుమార్, మండల స్థాయి అధికారులు శశికుమార్, ముక్రీద్, నర్సింలు డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి, రమేశ్, ప్రభాకర్‌రెడ్డి, తహా, విజయలక్ష్మి, నీరజా, ఎంపీటీసీలు పండరి, గులప్ప, లీలారాణి, లక్ష్మీసుభాష్ రెడ్డి, శంకరమ్మ, మండల కో-ఆప్షన్ మెంబర్ అబెదాలి, వివిధ గ్రామల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయంలో చోరీ

- **నెల రోజుల వ్యవధిలో మూడుసార్లు హుండీ పగులగొట్టిన దుండగులు**
- **గ్రామస్తుల ఆందోళన.. పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

కొల్చారం, డిసెంబర్ 5: ఎనగండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని దుంపలకుంట చౌరస్తా సమీపంలో ఉన్న శ్రీ రేణుక(ఎల్లమ్మ) దేవాలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. ఆలయంలోని హుండీతో పాటు సీసీ కెమెరా, సీపీయూ, సౌండ్ సిస్టం ఇతర వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. వీటి విలువ రూ.లక్ష వరకు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గర్భగుడి తాళాలు సైతం పగులగొట్టి ఉత్సవ విగ్రహాలను చోరీ చేసేందుకు ప్రయత్నించారు. ఇప్పటికి మూడుసార్లు దొంగతనం జరుగగా, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ చేయడం లేదని, దీంతో తరుచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు వెంటనే స్పందించి చోరీకి పాల్పడిన వ్యక్తులను పట్టుకుని సొమ్ములు, వస్తువులు రికవరీ చేయాలని ఎనగండ్ల, దుంపలకుంట ప్రజలు కోరుతున్నారు.


**IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE AT: ZAHEERABAD.**
**O.S.No. 97 OF 2022.**

Between
Sri Kethaki Sangameshwara Temple, Rep., by its Chairman Kompally Narayan Reddy ...Plaintiff

A N D

Sugandamma and others ...Defendants

**PUBLIC NOTICE**

To,
D3: Madapathi Jagadishwar Swamy S/o Siddiramaiah Swamy, Aged about Major, Occ: Agriculture, R/o Giniyarpally Village, Jharasangam Mandal, Sangareddy District, Telangana State.
Take notice that Petitioner filed the above suit for Declaration and cancelation of sale deed and perpetual injunction against you i.e Defendant No.3 before the said Hon'ble court. The case is posted on 08-12-2023. for your appearance before the said court on the said date at 10.30 a.m. if you have any claim or objection appear before Honourable Junior civil Judge Court At Zahirabad on above said date and time by person or through Advocate, otherwise on the said date and time before the said court the case will be decided as per law.
DATE: 06-12-2023.
PLACE: ZAHIRABAD

**// BY ORDER OF THE COURT //**
**Sd/- GURU RAJ KULKARNI,**
**B.MAHESH KUMAR,**Advocates
Zahirabad, Cell: 8008218113



చేగుంటలో ఎరువుల డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోవింద్, ఏవో హరిప్రసాద్

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

- **జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోవింద్**
- **విత్తన, ఫర్టిలైజర్ డీలర్లతో సమావేశాలు**

చేగుంట/చిన్నశంకరంపేట డిసెంబర్ 5 ః ఎరువుల దుకాణాల్లో యజమానులు తప్పని సరిగా స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోవింద్ పేర్కొన్నారు. చేగుంట, చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి రైతువేదికల్లో విత్తన, ఫర్టిలైజర్ డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించాలన్నారు. కొనుగోలు సమయంలో తప్పని సరిగా రశీదులు అందించాలని సూచించారు. ఎరువుల దుకాణాల వద్ద స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో ఏవో హరిప్రసాద్, చిన్నశంకరంపేట మండల వ్యవసాయ అధికారి లక్ష్మీప్రవీణ్, విత్తన డీలర్లు ప్రశాంత్,రాజు, పోలంపల్లి సిద్దిరాములు, బాలకృష్ణ, శ్రీకాంత్, మహేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఈ నెల 8న బ్యాడ్మింటన్ సెలెక్షన్స్

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 5: ఉమ్మడి జిల్లా పరిధిలో ఈ నెల 8న బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్టు జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి అమూల్యమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఈ నెల 8న సంగారెడ్డి జిల్లా బీరంగూడలోని వీఎస్‌కే బ్యాడ్మింటన్ అకాడమీ, గ్రీన్‌ఫీల్డ్‌లోఎంపికలు జరుగుతాయన్నారు. 7వ తేదీలోగా క్రీడాకారులు పేర్లను నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. వివరాల కోసం 9441648019, 9949005584 నెంబర్లలో సంప్రదించాలన్నారు. అండర్ 14/17 బాక్సింగ్ పోటీల కోసం ఈ నెల 9న సంగారెడ్డిలోని ఇంటర్నేషనల్ బ్రూస్‌లీ కుంగ్‌ఫూ, కరాటే అకాడమీ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్‌లో ఎంపికలు చేపట్టనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు తమ ఒరిజినల్ బోనాఫైడ్ సర్టిఫికెట్‌తో హాజరు కావాలన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తిమృతి

హత్నూర, డిసెంబర్ 5 ః గుర్తుతెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతిచెందిన సంఘటన హత్నూర మండలం మల్కాపూర్ శివారులోని నర్సాపూర్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. హత్నూర ఎస్ఐ సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి సమయంలో వాహనం ఢీకొనడంతో గుర్తుతెలియని వ్యక్తి (45) అక్కడికక్కడే ప్రాణాలొదిలాడు. మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానలో ఉంచినట్లు ఎస్ఐ తెలిపారు. సంబంధిత వ్యక్తులు సెల్ 8019656752 నంబర్‌ను సంప్రదించాలన్నారు.





**CHANGE OF NAME PUBLIC NOTICE**

This change of name notice is hereby given that my client **Patel Kamlesh Bhai S/o Patel Mani Bhai,** R/o H.No. 1-55/A, Chegunta Village and Mandal, Medak District, Telangana-502255. Have changed name as **Patel Kamlesh Bhai from Patel Kamlesh Bhai Mani Bhai.** Hence this public notice.
**Sd/- B Srinivas,** Advocate
Main Road, Toopran, Medak District-502334. Cell: 9849662402

**PUBLIC NOTICE**

The public in general are here by informed that Sri.Ajmara Bheema S/o Ajmara Mangya, has approached my client i.e., A.P. Grameena Vikas Bank, AMH Gajwel Branch, for sanction and release of loan and offered his property i.e., Plot No.46/B admeasuring 200 sq.yards in Sy. Nos. 623/A, 624/A, 625/A, 626/A, 627/A, 628/A, 638/A, 623/AA, 624/AA, 625/AA, 626, 627, 628, 638, with specific boundaries, situated at Toopran Village and Mandal, Medak District, covered under registered sale deed No.2061/2018 of S.R.O., Toopran and further informed that the link documents i.e., registered sale deed No.9064/2007 was lost beyond recovery. In this connection the public are informed to submit objections if any within 5 days after this publication to me or to my client for mortgaging the above property in favour of my client-bank. If no objections are received within the above stipulated time, it shall be deemed that there are no objections and my client-bank will proceed further. Later no objections will be entertained.

**Sd/- G.KALI PRASAD,**
ADVOCATE,
GAJW EL, DISTRICT SIDDIPET.
Cell No. 9440493461

**IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE AT: ZAHEERABAD.**
**O.S.No. 202 OF 2020.**

Between
Eramma & others ...Plaintiff

A N D

T. Anjamma & others ...Defendants

**PUBLIC NOTICE**

To,
D6: Chillapalli Narayana S/o Chillapalli Malgonda aged about 50 years, Occ: Agriculture, R/o Khaleelpur Village, Nyalkal Mandal, Sangareddy District, Telangana State.
Take notice that Petitioner filed the above suit for Partition and separate possession against you i.e Defendant No.6 before the said Hon'ble court. The case is posted on 08-12-2023. for appearance before the said court on the said date at 10.30 a.m. if you have any claim or objection appear before Honourable Junior civil Judge Court At Zahirabad on above said date and time by person or through Advocate, otherwise on the said date and time before the said court the case will be decided as per law.
DATE: 06-12-2023.
PLACE: ZAHIRABAD

// BY ORDER OF THE COURT //
**Sd/- G.SRINIVAS REDDY**
Advocate , Zahirabad,
Cell: 8008218113